# “తీర్పు తీర్చకుడి”

## మత్తయి 7:1-12, పరిశీలన 1, 2 వచనాలను

మనుష్యులతో ఎలా మసలుకోవాలనేది క్రైస్తవ జీవితం జీవించడంలో మనం ఎదుర్కొనవలసిన సవాలైయుంది. ప్రభువు ఈ సమస్యను ఎరుగును గనుక ఆయన తన కొండమీద ప్రసంగంలో బాంధవ్యాలను గూర్చి ఎక్కువగా మాట్లాడారు. ఇతరుల యెడల కనికరము కలిగి ఉండమన్నారు (5:7), సమాధానపరచువారై ఉండమన్నారు (5:9). ప్రతి శ్రోతయు మంచి ప్రభావముగలవారై ఉండమన్నారు (5:13-16). నిర్నిమిత్తంగా సహోదరుని మీద కోపపడవద్దనీ, అతనితో సమాధానపడుమని ఆయన అన్నారు. (5:21-26). మనలను బాధించేవారిపట్ల ఎలా మసలుకోవాలో, మన శత్రువుల పట్ల మన వైఖరిని గూర్చి ఆయన మాట్లాడారు (5:38-48). ఈ అంశంమీద ప్రభువు ఉపదేశానికి సంబంధించి ఒక భాగానికే వచ్చాం: మత్తయి 7:1-12. ఇతరులతో మనం ఎలా మసలుకోవాలో ఈ పన్నెండు వచనాలు చాలా సంగతులను తెలుపుతున్నాయి.

కొండమీద ప్రసంగం అనేది మన జీవితాల మీద నిలిచి ప్రకాశించు కాంతిలా ఉండి మన బలహీనతలను బయలుపరచుతుంది. ఈ ప్రసంగంలోను, వచ్చేదానిలోను దేవుని వాక్యము యొక్క వెలుగును నీ మీద వేస్తాను. కొంత దీనితో అస్థిమితం నీకు కలుగవచ్చు. ఈ ప్రసంగాన్ని గంటల తరబడి చేశానన్న సంగతిని అర్థం చేసికోవాలి. ఈ లేఖన భాగాలను ఆయా తర్జుమాలలో చదివాను సరిగదా, మూడు వందల పేజీల కామెంటరీస్‌ను చూచాను. ఆ సమయమంతటిలో కిరణపుంజమంతా నా మీదే నిలిచియుంది, నా లోపాలను బయటపెట్టింది. నేను చెడ్డ స్వభావలక్షణాలతో కొట్టుమిట్టా డాను. ఈ లేఖన భాగాలు వాటి మీదనే ప్రకాశించాయి. నీవు కూడా కొన్ని సార్లు అలాటి యిరకాటాల్లో పెట్టబడవచ్చు. అయితే గంటల తరబడి నేను ఈ లేఖనాన్ని పరిశీలించానని నీవు నమ్మవచ్చు.

1నుండి 12 వచనాలు మనం పరిశీలించకముందు, యితరులతో మనం ఎలా మసలుకోవాలో అనే దాన్ని గూర్చి ఈ భాగమంతటిని ఎందుకు చేర్చానో నేను నీకు చెప్పవలసి యుంటుంది. 1నుండి 6 వచనాలవరకు తీర్పుతీర్చడం అనే విషయాలతోను, పరిశుద్ధమైన దానిని కుక్కలకు పెట్టవద్దన్న సంగతిని గూర్చియు ఉంది. 7నుండి 11వరకు, ప్రార్థన, దాని శక్తిని గూర్చి ప్రభువు బోధించారు. 12వ వచనంలో, “కావున” అంటూ యితరులతో ఎలా పొందిక కలిగి ఉండాలో - సువర్ణ సూత్రాన్ని ఆయన యిచ్చారు. “కావున” అంటూ ఆ అంశాన్ని ముగించుతూ, సంక్షిప్తంగా దాన్ని ఒక దరికి ఆయన తెచ్చారు. అందువలన, ఒక విధంగా, 7నుండి 11 వచనాలు ఈ అంశమంతటితో సంబంధం కలిగి ఉంటాయి. ఈ కారణాన్నిబట్టి, 1నుండి 12 వచనాలు యితరులతో ఎలా మసలుకోవాలి అనే మన అంశంలో చేర్చాను.

మన లేఖన భాగంలో నుండి ఆరు సత్యాలను వెలికి తెస్తాను: యితరులతో ఎలా

మసలుకోవాలో అనే ఆరు ముఖ్యమైన సంగతులవి. వీటిలో మొదటి దానినే–కేవలం రెండు వచనాలను మాత్రమే ఈ ప్రసంగంలో[1] చర్చించుచుతాను. మొదటి రెండు వచనాలు తీర్పుతీర్చడం మీద ఉన్నందున, ఈ ప్రసంగాన్ని నేను "తీర్పు తీర్చకుడి" అని పిలుస్తున్నాను.[2] దీనివెంట వచ్చే ప్రసంగంలో మిగిలిన ఆయిదు సత్యాలను చర్చించుచుతాను.

## యేసు ఆజ్ఞాపించినదేమి? (1ప వ.)

ఇతరులతో మనం ఎలా మసలుకోవాలో మనం తెలిసికోగోరితే, మొదటిగా తీర్పు తీర్చే స్వభావాన్ని మానుకోవాలని ప్రభువు తెలియజేశారు. లేఖన భాగం యిలా ఆరంభమౌతుంది: "మీరు తీర్పు తీర్చకుడి, అప్పుడు మిమ్మును గూర్చి తీర్పు తీర్చబడదు" (1వ.) ఆది భాషలో, తన శ్రోతలు విమర్శకులుగా ఉండడం మానాలనే రూపాన్ని ప్రభువు ఉపయోగించినట్టు కన్పిస్తుంది."ఇతరులను విమర్శించడం మాను కొనుడి" అని విలయమ్స్ తర్జుమాలో ఉంది.[3]

మొదటి చూపులో సంబంధాలపై వ్యతిరేక వాచకంతో ప్రారంభమైనట్టు కన్పిస్తుంది. ఇది రమ్యమైన సువర్ణ సూత్రంతో ముగిస్తుంది. పలు కారణాలను బట్టి ప్రభువు యిలా ప్రారంభించియుండవచ్చు.

### సార్వత్రిక అవసరతను తీర్చడానికి

తన శ్రోతలందరికి యిది అవసరమైయున్నందున తీర్పు తీర్చడం విషయంలో హెచ్చరికతో క్రీస్తు దీన్ని ప్రారంభించియుండవచ్చు–మనకు కూడా ఈ గద్దింపు కావలసిందే. మత్తయి 7:1లోని ప్రభువు వారి ఆజ్ఞను మనలో ప్రతి ఒక్కరు ఉల్లఘించకుండ ఇరవై నాల్గుగంటల కాలం దాటిపోక పోవచ్చు. ఈ ఆజ్ఞకు లోబడడంలో తప్పిపోయే దానికంటే యితరులతో మన సంబంధాలను అంత త్వరగా తెంపేది ఏదీ ఉండదు.

### చెడ్డ ప్రభావాన్ని ప్రక్కన పెట్టడం

ప్రభువు తీర్పు తీర్చే ఈ అంశంతో ప్రారంభించడానికి అవకాశం, శాస్త్రులు పరిసయ్యులు ఆయన మనస్సులోనుండి ఎన్నడూ దూరంగా తొలిగిపోకుండయుండవచ్చు. ఆయన ఎక్కడికి వెళ్లితే వారు అక్కడికి వెళ్ల నారంభించారు; ఏదైనా తప్పుపట్టి ఆయనను నిందించాలి, నేరం మోపాలనేదే వారి ధ్యేయం (లూకా 6:1–7). (పరిసయ్యులతో కలిసి) ఆయన శత్రువులు అప్పటికే ఆయనను చంపాలనే ఏర్పాట్లలో ఉండిపోయారు (యోహాను 5:18).

ఈ విధంగా, ప్రత్యక్షంగాను పరోక్షంగాను తన కొండమీద ప్రసంగంలో ప్రభువు చాలా సార్లు వారిని ప్రస్తావించారు. 5:20లో ఆయన యిలా అన్నారు: "శాస్త్రుల నీతికంటెను పరిసయ్యుల నీతికంటెను మీ నీతి అధికము కాని యెడల మీరు పరలోక రాజ్యములో ప్రవేశింప నేరరని మీతో చెప్పుచున్నాను." అధ్యాయం తరువాత భాగంలో – తన బోధకును ధర్మశాస్త్రసంబంధమైన పారంపర్యాలకు – పరిసయ్యులవలన

రూపొందింపబడిన వాటికిని మధ్యగల తారతమ్యాలను గూర్చి ఆయన మాట్లాడారు. అధ్యాయం 6లోని తొలి భాగంలో, ఆయన ధర్మం చేసేటప్పుడు ముందు బూర ఊదించుకునే, వీధుల మూలలో నిలిచి ప్రార్థనలు చేసే, వారు ఉపవాసమున్నట్టు ఎల్లరూ తెలిసికోవాలని కోరే వేషధారులను ఖండించారు. ఆయన వర్ణనల్లో పరిసయ్యులున్నట్టు ప్రతివారు గుర్తించారు.[4]

తప్పని చెప్పే క్రీస్తు తీర్పులో శాస్త్రులు పరిసయ్యులు దోషులైయున్నారు. సమాజంలోని ఎక్కువ భాగమైయున్న సుంకరులు (లూకా 18:9–14), సామాన్యజనులను మాత్రమేగాక, సమరయులు, అన్యజనులను వారు దోషులుగా ఎంచేవారు. పైగా, వారు అందరికంటె అధికులన్నట్టు భావించేవారు. వారు యితరులను హీనంగా చూస్తారు సరిగదా, వారి మీద ఎట్టి కనికరమును వారు చూపరు. ఇతరులతో మనకు సరియైన సంబంధాలు ఉండవలసివస్తే, శాస్త్రుల నీతికంటెను పరసయ్యుల నీతికంటెను మన నీతి అధికమైయుండాలి (మత్తయి 5:20).

### వ్యతిరేకపు భావనను తొలిగించుట

అనుకూలార్థపు బాంధవ్యాలకు రాకముందు వ్యతిరేకార్థ భావనును తొలిగించగోరి క్రీస్తు ప్రభువు యిలా ఆరంభించి ఉండవచ్చు. పూల మొక్కలు నాటకముందు మనం కలుపుతీయ నవసరం ఉండవచ్చు.

అయినా అది ఏ కారణం బట్టియైనా కాని – "మీరు తీర్పుతీర్చకుడి, అప్పుడు మిమ్మును గూర్చి తీర్పుతీర్చబడదు" అనే చోటునుండి క్రీస్తు ఆరంభించారు.

## క్రీస్తు భావం ఏది కాదు (1ఎ వ.)

లౌకిక మనస్సు కలిగి బైబిలు విద్యలేనివారు ఎరిగిన కొన్ని లేఖన భాగాల్లో యిది ఒకటి.[5] "తీర్పుతీర్చబడకుండునట్టు మీరు తీర్పు తీర్చకుడి" అన్న KJV పద ప్రయోగంతో ప్రత్యేకంగా వారు పరిచయం కలిగియుంటారు.

నా సొంత అనుభవంలో, "తీర్పు తీర్చకుడి, అప్పుడు మిమ్మును గూర్చి తీర్చ బడదు" అనే మాటలు బహు తరచుగా దోషభరితుల పెదవుల మీద లేదా వారితో ఏకీభవించేవారి నోటను గాని వినిపించాయి. ఎవడూ తప్పని మనం అనకూడదని వారంటారు. లేదా మారుమనస్సుపొందని వారికి తీవ్ర పరిణామాలు వేచియున్నవని మనం అనకూడదట.[6] క్రీస్తు ఈ ఉపదేశం చేయనుద్దేశించారా?

మత్తయి 7:1లోని "తీర్పు తీర్చు" అనే మాటకు అర్థాన్ని గుర్తించకముందు, దాని అర్థం ఏది కాదో నన్ను ముందు గట్టిగా నొక్కి చెప్పనివ్వండి.

### సివిల్ తీర్పుకు వ్యతిరేకమయ్యింది కాదు.

బైబిలు తనకు తానే వ్యతిరేకించుకొనదు గనుక, సివిల్ తీర్పులనేవి లేకుండా పోవడం దాని ఉద్దేశం కాదు. (అంటే, దేశంలోని కోర్టుల తీర్పును యిది వ్యతిరేకించదు). తీర్పు

తీర్చుడానికి దేవుడు సివిల్ గవర్నమెంటుకు అధికారం అనుగ్రహించాడు (1 పేతురు 2:13, 14; తీతు3:1; రోమా 13:1లను చూడు).

**సంఘ క్రమశిక్షణను రద్దుపరచడం కాదు.**

"ఆ లేఖన భాగము జాతీయ ప్రభుత్వాలకు సంబంధించింది కాదు. అది స్థానిక సంఘానికి లేక దాని పెద్దలకు సంబంధించింది. పెద్దలు దాని సభ్యులకు తీర్పుచెప్పకుండ, వారు తప్పని, గనుక క్రమశిక్షణ చేయబడాలని చెప్పకుండ వారిని ఖండిస్తుందని" కొందరన్నారు. సంఘంలో లేని వారు ఆ మాట అంటే అది వేరే విషయం కాని, కొందరు సంఘ సభ్యులు కూడా అలా అంటారు. ఒకానొక స్థానిక సంఘ పెద్ద నాతో యిలా అన్నాడు: "నేను సంఘ పెద్దగా ఉన్నప్పుడు, ఎవనిని సహవాస బహిష్కారం చేయలేదు. 'మీరు తీర్పుతీర్చ బడకుండునట్లు ఎవనికిని తీర్పు తీర్చకుడని' ప్రభువే అన్నాడు గదా."

బైబిలు తనకు విరుద్ధంగా నిలిచియుండదు. గనుక, సంఘ క్రమశిక్షణ జరిగించ కూడదని మత్తయి 7:1 బోధింపదు. "తీర్పు తీర్చకు" అని చెప్పిన యేసే సంఘ క్రమ శిక్షణను జరిగించమని చెప్పాడు (మత్తయి 18:15-17). అపొస్తలులను సర్వ సత్యములోనికి నడిపించుటకు ఆయన పరిశుద్ధాత్మను పంపినప్పుడు, (యోహాను 16:13), సంఘక్రమశిక్షణకు అవసరమగు శక్తివంతమైన లేఖనాలను లిఖించడానికి ఆయన పౌలును, యితరులను నడిపించారు ( 1 కొరింథీ. 5:5, 9; 2 థెస్స. 3:6, 14, 15; తీతు 3:9-11).

**వ్యక్తిగతమైన తీర్పును ఖండించడం కాదు**

"ఈ లేఖనం సంఘ క్రమశిక్షణను గూర్చి మాట్లాడకపోవచ్చు, కాని వ్యక్తులుగా క్రైస్తవులు ఎవరినైనా నైతికంగా లేక సిద్ధాంతపరంగా తప్పు అనే హక్కు ఎన్నటికి లేదని అది బోధించవచ్చునని" యింకోకరు అన్నారు లేక అనవచ్చు.

బైబిలు తన్ను తానే ఛేదించుకొనదని నేను మరోసారి నొక్కి చెప్పవలసివస్తుంది. ఇది సత్యమైయున్నందున, యితరులను గూర్చి తీర్పులు చెప్పవద్దని మత్తయి 7:1 బోధించడం లేదు. తరువాత ప్రసంగంలో, 6వ వచనాన్ని మనం చదువుతాం. అక్కడ "పరిశుద్ధమైనది కుక్కలకు పెట్టకుడి, మీ ముత్యములను పందుల యెదుట వేయ కుడి ..." "కుక్కలు," "పందులు" అనే వాటి విషయంలో సరియైన తీర్పు తీర్చకుండ ఈ ఆజ్ఞకు మనం లోబడలేం. చదవడానికి నియమించబడిన వాటిని నీవు పూర్తిచేసి యుంటే, అబద్ధ ప్రవక్తలను గూర్చి హెచ్చరింపబడ్డాం (మత్తయి 7:15-20) "వారి ఫలములవలన వారిని తెలిసికొందురు" అని అన్నప్పుడు, అబద్ధ ప్రవక్తలను మనం ఎరుగగలమని ఈ లేఖనమే తెలుపుతుంది. (16వ.). మనం తీర్పరులం కాము; మనం ఫలాలను పరిశీలించే వారమని ప్రసంగీకులు కొన్ని సార్లు అంటారు. ఇతరులను గూర్చి మనం సరియైన అవగాహన కలిగినవారమై యుండాలి, వారిని గూర్చి మనం

నిర్ణయాలను చేసికోవలసియుంటుంది (రోమా 16:17; గలతీ. 1:8, 9; ఫిలిప్పీ. 3:2; 1 యోహాను 4:1).

## యేసు యొక్క అర్థమేమి? (1ఎ వ.)

"తీర్పు తీర్చడం" అనే పద భావం ఏదికాదో పరిచయం చేసిన తరువాత, "దాని భావమేమి?" అనే ప్రశ్నకు మనం బదులు చెప్పవలసినవారమై ఉన్నాం.

"తీర్పు తీర్చు" అనేదానికి గ్రీకు పదం Krino. దానిలో నుండి "Criticize" అనే ఆంగ్ల పదం వచ్చింది. "Criticize" అనే పదాన్ని మనం సాధారణంగా వ్యతిరేకార్థంలోనే వాడతాం.

యితరులలో లోపాలను చూపడం అని తలంచుతాం. అయితే "Criticize" అనే మాటకు "విలువ కట్టడం" లేక "వెలకట్టడం" అనేది అర్థం. కట్టే ఈ విలువ వ్యతిరేకార్థం కావచ్చు లేదా అనుకూలార్థం కావచ్చు; అది చెడ్డది కావచ్చు, లేక మంచిదే కావచ్చు; అది లయపరచేది కావచ్చు లేదా నిర్మాణాత్మకమైనది కావచ్చు. తన శ్రోతలలో ఒక గుంపుతో మాట్లాడుతూ, "... న్యాయమైన తీర్పులు తీర్చుడి" అని ప్రభువే అన్నారు (యోహాను 7:24). గనుక మత్తయి 7:1లోనిది యితరుల పట్ల తీర్పులు తీర్చే విషయంలో సార్వత్రికమైన ఉత్తరవు కాదు. దేవుడు మనలో ఉంచిన విమర్శనాత్మకమైన శక్తి జంతువులనుండి మనలను వేరుచేసే లక్షణాలలో ఒకటైయుంది.[7] రుజువును మనం తూచగలం. మనం విలువకట్టగలం; మనం తీర్పులు తీర్చగలం.

అయినా, మనం చేయకుండవలసిన తీర్పులు ఒక రకమైనవి ఉన్నాయని ప్రభువు మాటలు మనకు బోధిస్తున్నాయి. క్రీస్తు ప్రభువు ఖండించే కొన్ని రకాలైన తీర్పులను గూర్చి మనం యిక్కడ ఆలోచన చేద్దాం. అంశాన్ని యిప్పుడే ముగించలేను. (మన జీవితాలను, హృదయాలను వెలుగులోనికి తెచ్చే పరిస్థితికి వచ్చాం, యిక్కడ మనం కలతపడేది).

### పక్షపాతంతో కూడిన తీర్పు

మన పూర్వచరిత్ర. పరపక్ష ద్వేషము, మన తీర్పులకు సంబంధించి యిష్టపడే రంగు అనేవి సాధారణమైన లోపములు. ఇటువంటి వాటిని లేకుండా చేయడం కష్టం. ప్రాచీన గ్రీసు దేశస్థులు తమ ముఖ్యమైన తీర్పులు వాస్తవాలవైపునకే మొగ్గునట్లు కొన్ని సార్లు విచారణ చీకటిలోనే జరిపేవారని నేను విన్నాను. అనేకులు విమర్శనా దృష్టితో ఉంటారు ఎందుకంటే, వారు తమ్మునుగూర్చి "తక్కువగా అంచనా వేస్తారని"[8] సాంఘీక శాస్త్రజ్ఞులంటారు. ఒకడు తన్ను గూర్చి ''తక్కువ స్థాయి మర్యాదగలిగి నట్టు''ఆలోచించేటప్పుడు, అతడు తన్నుతాను హెచ్చించుకొనజూస్తాడు. లేదా యితరులను క్రిందికి లాగతాడు – ఇతరులను క్రిందికి లాగడం సులభమైనట్టు అనేకులు కనుగొంటారు.

## ఒకే రకమైన తీర్పు

కొన్ని సార్లు మనం తొందరపాటుతో, వాస్తవాలన్నీ తెలిసికోకుండ లేక పరిస్థితులన్నీ ఎరుగకుండ తీర్పులు చేస్తాం. పరిస్థితులనే అరడజను యిటుకలను తీసికొని, నిందించడమనే యిల్లంతటిని నిర్మిస్తాం. ఏమి నిజంగా జరిగిందో దాని సమాచారమంతా సంపూర్ణంగా మన వద్ద లేకపోవచ్చు. మనకు ఆ పూర్వచరిత్రగాని, లేక నేరం మోపేవాడియొక్క ఉద్దేశమో మనకు అందక పోయి ఉండవచ్చు. తన జీవితానికి అది రూలో లేక యిష్టాన్ని పుట్టించేదో మనకు తెలియదు. "న్యాయమైన తీర్పులు తీర్చుడి" అని జనసమూహాలతో ప్రభువు పలికినప్పుడు, "వెలిచూపును బట్టి తీర్పు తీర్చకుడి" అనియు ఆయన వారిని హెచ్చరించారు (యోహాను 7:24ఎ).

## అసాధ్యమైన తీర్పు

మనం ఒకనికి తీర్పు తీర్చేటప్పుడు, తన స్వభావాన్ని గూర్చి బహు తరచుగా తీర్పు చెప్ప ప్రయాసపడతాం. మనం ప్రభువువలె మనుష్యుల ఆంతర్యాన్ని ఎరుగలేము గనుక (యోహాను 2:25), యితరుల ఉద్దేశమేమైయుందో మనం ఎరుగగలం. నిశ్చయత లేదు. "అతడు యిది లేక అది చేశాడు" అని మనం అనవచ్చు గాని, "నిశ్చయంగా అతడు యిది చేశాడు, ఎందుకంటే ..." అని మనం చెప్పజాలం. పౌలు యిలా అడుగుతున్నాడు: "ఒక మనుష్యుని సంగతులు అతనిలోనున్న మనుష్యాత్మకేగాని మనుష్యులలో మరి ఎవనికి తెలియును?" (1 కొరింథీ. 2:11ఎ). "తాను తెలివిగలదని ఆమె అనుకుంటుంది"; "తానేదో ఒక గొప్పవాడని అనుకుంటాడు" అనే మాటలు వినిపిస్తూ ఉంటాయి.[9] ఇతరుల ఉద్దేశాలను గూర్చి మనం ఎంత తరచుగా తీర్పులు చేస్తూ ఉంటాం!

## కనికరము లేని తీర్పులు

ప్రజలు జరిగించే కార్యముల విషయంలో మేలుగా ఆలోచించడానికి మారుగా హీనంగా కొలతలు వేస్తాం. "శ్రేష్ఠమైన దానిని నమ్ముటకు ప్రేమ ఎల్లప్పుడు ఆతురతగా ఉంటుంది" అని 1 కొరింథీ. 13:7బి మొఫ్ఫట్ తర్జుమా అంటుంది.[10]

తాను జరిగించే పనులను బట్టి ఒక వ్యక్తిని మనం ఎరుగుతామనేది నిజమేగాని, తరచుగా అతని కార్యాలు రెండు వ్యాఖ్యానాలు మధ్య: మంచి చెడ్డ అనేవాటికి లోనౌతాయి. ఆలాటప్పుడు ఆ వ్యక్తి ఏమి చేశాడు మనం సాధారణంగా వ్యాఖ్యాన్ని చేస్తాం?

## కఠినమైన తీర్పులు

ఇప్పటివరకు పేర్కొన్న వ్యతిరేక విధానాలకు ఫలితంగా, తీర్పుల విషయంలో మనం కొన్నిసార్లు కఠినంగా, దుఃఖకరంగా, వేషధారణగా ఉంటాం. మన తీర్పులు కనికరంతోను ప్రేమతోను ఉండవలసిన సందర్భంలో యిలా జరుగుతుంది. పేతురు యిలా అన్నాడు: "ప్రేమ అనేక పాపములను కప్పును గనుక అన్నిటికంటె ముఖ్యముగా ఒకనియెడల ఒకడు మిక్కుటమైన ప్రేమగలవారైయుండుడి" (1 పేతురు 4:8).[11]

ఇతరులతో సరిగా మసలుకొనడమనేది ఎక్కువ భాగం స్వభావానికి సంబంధించినదై యుంది. ఒకవైపు, ప్రేమగల దయగల స్వభావంతో మేలైన దాన్ని చేసి పైకి లేవనెత్తాలనే తత్వముంది. మరోవైపు కఠినమైన, దయలేని, తీర్పుతీర్చే తత్వముంది. "ఒకడు దేనికి అర్హుడో దానిని పొందడం" చూచి ఆనందించేది యిందులో ఉంది.

## క్రీస్తు వాగ్దానం చేసిందేమి? (1బి-2).

ఇదంతా మనస్సులో పెట్టుకొని, మిగిలిన లేఖనభాగాన్ని చర్చించుదాం: 1వ వచనంలో చివరిది, దానితో రెండవ వచనం.

### కనికరము యొక్క అవసరత

"తీర్పు తీర్చకుడి" అని ప్రభువు చెప్పిన తరువాత (1ఎ వ.), "అప్పుడు మిమ్మును గూర్చి తీర్పు తీర్చబడదు" అని అన్నారు (1బి వ.). తరువాత ఆ భావనను 2వ వచనంలో యిలా అన్నారు: "మీరు తీర్చు తీర్పు చొప్పుననే మిమ్మును గూర్చియు తీర్పుతీర్చబడును, మీరు కొలుచుకొలత చొప్పుననే మీకును కొలవబడును." కొంతవరకు, ప్రస్తుత ప్రపంచములో కూడా ఈ సూత్రము నిజమే. జీవితం అద్దంలాంటిది. ఇతరులను మనమెట్టి మర్యాదతో చూస్తామో మనకును అట్టి మర్యాదయే లభిస్తుంది. లూకా రచనలో ఈ భాగం నొక్కి చెప్పబడినట్టుంది:

> తీర్పు తీర్చకుడి, అప్పుడు మిమ్మును గూర్చి తీర్పు తీర్చబడదు; నేరము మోపకుడి, అప్పుడు మీ మీద నేరము మోపబడదు; క్షమించుడి, అప్పుడు మీరు క్షమింపబడుదురు; ఇయ్యుడి, ఆప్పుడు మీకియ్యబడును; అణచి, కుదిలించి, దిగజారునట్లు నిండుకొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మరల కొలవబడునని చెప్పెను[12] (లూకా 6:37, 38).

లూకా 6:37బి లో "ఇతరుల పట్ల కఠినముగా వ్యవహరింపకుడి; అప్పుడు వారును నీ పట్ల అలాగే ఉందురు" అని Living Bible అన్నది.

ఏదియెలాగున్నా, సందర్భంలో, క్రీస్తు ప్రభువు ప్రత్యేకించి దేవుని తీర్పును సూచిస్తున్నాడు: ప్రపంచ అస్తిత్వంలో నేయబడిన సూత్రమేమంటే, తొందరలోనో లేక ఆలస్యంగానో, మనం విత్తునది కోస్తాం. (గలతీ. 6:7). మొర్దెకై కొరకు సిద్ధపరచిన ఉరికొయ్య మీద హామాను ఉరితీయబడ్డాడు (ఎస్తేరు 7). "గొయ్య త్రవ్వువాడు దానిలోపడును" అని (ప్రసంగి. 10:8) అంటుంది. మత్తయి 7:1, 2లు ప్రత్యేకించి దేవుని నిత్య తీర్పుకు వర్తిస్తుంది (7:21–27 కూడా చూడు). ఒకనాడు మనలో ప్రతిఒక్కరు ప్రభువు ఎదుట నిలువబడి "తన్ను గురించి దేవునికి లెక్క యొప్పగింపవలెను" (రోమా 14:12). అంతంలో, ఈ తీర్పే ప్రాముఖ్యం.

ధవళమైన మన సింహాసనం యెదుట నిలబడినట్టు నిన్ను గూర్చి నీవే ఊహించుకొని చూడు (ప్రకటన 20:11); ఇతరులను నీవు కొలిచిన కొలతతో నీకు కొలవబడడం,

నీవు తీర్చిన తీర్పుతోనే మరల నీకు తీర్పు తీర్చబడడం జరుగుతూ ఉంటుంది. నీవు ఈ విధంగా తీర్పు తీర్చబడినట్టయితే, నీవు కుడివైపునకు వెళ్లతావో ఎడమవైపుకే వెళ్లతావో (మత్తయి 25:31-33)? యాకోబు రచనలో కొంగురపరచే ఈ మాటలను ఆలోచించు: "కనికరము చూపనివాడు కనికరములేని తీర్పుపొందును." (2:13ఎ).

### సామాన్యమైన జ్ఞానం అవసరం

మత్తయి 7:1-12లో కన్పించే హెచ్చరికను కొంతసేపు ఆగి ఆలోచింపవలసి యుంటుంది. మనం తీర్పరుల తత్వం కలిగియున్నామా లేదా అనేదానిమీద మాత్రమే దేవుని తీర్పులు ఆధారపడతాయని 1, 2 వచనాలలో ప్రభువు చెప్పలేదు. ఒకడు ఎలా జీవిస్తున్నాడు అనే విషయం పట్టింపులేకుండ ప్రతి ఒక్కరు సరిగానే ఉన్నారని భావించినంత మాత్రాన, నీవు ఆత్మ సంబంధంగా అంగీకరింపబడతావని ఆయన బోధించలేదు. మనకు కేవలం కొండమీద ప్రసంగం మాత్రమే లభ్యమయ్యిందనుకో, ఆలాటి పరిస్థితిలో కూడా 7:1, 2 వచనాలను అలా వ్యాఖ్యానించడం సత్యమై ఉండదు. ఈ ప్రసంగాన్ని ముగించుతూ, "ఆయన మాటలు విని వాటి చొప్పున చేయు ప్రతివాడును బండమీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధిమంతుని పోలి ఉంటాడని" ప్రభువు అన్నారు (7:24, 25).

### వినయంగా ఉండడం అవసరం

7వ అధ్యాయం మొదటి రెండు వచనాలలో, మనం ఎల్లప్పుడు తీర్పులు చేసికోవలసిన అవసరమున్నా - మనలను, యితరులను కాపాడుకొనడానికి - మనం దేవుళ్ళు కాదన్న సంగతిని మనం గుర్తించాలి. పౌలు యిదే సూత్రాన్ని నొక్కి చెప్పాడు:

> పరుని సేవకునికి తీర్పు తీర్చుటకు నీవెవడవు? అతడు నిలిచియుండుటయైనను పడియుండుటయైనను అతని సొంత యజమానుని పనియే (రోమా 14:4).

> మీ చేత ... నేను విమర్శింపబడుట నాకు మిక్కిలి అల్పమైన సంగతి; నన్ను నేను విమర్శించుకొనను ... నన్ను విమర్శించువాడు ప్రభువే. కాబట్టి సమయము రాకమునుపు, అనగా ప్రభువు వచ్చువరకు, దేనిని గూర్చియు తీర్పుతీర్చకుడి. ఆయన అంధకారమందలి రహస్యములను వెలుగులోనికి తెచ్చి హృదయములలోని ఆలోచనలను బయలు పరచునప్పుడు, ప్రతివానికి తగిన మెప్పు దేవునివలన కలుగును (1 కొరింథీ. 4:3-5).

"మనుష్యులుగా ఉండ మానుకోమని (జంతువుల నుండి మనలను వేరుపరచ సహాయపడే విమర్శనాత్మకమైన శక్తులను వదలుకొనడం వల్ల) యేసు మనకు తెలుపలేదు గాని (మనకు మనమే తీర్పరులై యున్నట్టు) దేవుని అంతటివారమై యుండాలనే కోర్కెను విడిచిపెట్టుదాం."[13]

మనం దేవుళ్ళం కాదు గనుక, మన తీర్పులు సహజంగానే లోపం కలిగియుంటాయి. ఇతరులతో మనకున్న సంబంధంలో, చివరిగా మనము, వారు దేవుని యెదుట నిలవాలని

జ్ఞాపకం ఉంచుకొని, దేవుడే చివరి తీర్పులు చేయువాడైయున్నాడని మరచిపోకూడదు. కనికరము, దయ, ఓరిమితో యితరుల యెడల మనం సంబంధం కలిగియుందాం.

## ముగింపు

ఇతరులతో మనకు సరియైన సంబంధం కలిగియుండాలంటే, మనం తీర్పరులుగా ఉండకుండాలని మత్తయి 7:1, 2లో ప్రభువు మనలను నేర్చుకోమన్నాడు. మన తరువాత పాఠంలో లేఖన భాగం నుండి యింకా అయిదు విషయాలను చూడబోతున్నాం. ఇతరులతో మనం సంబంధాలు కలిగియుండాలంటే –

- మన సొంత జీవితాల్లోనే అవసరమైన మార్పులు చేసికోవాలి (3–5 వచనాలు).
- జ్ఞానయుక్తంగాను, వినయంగాను మనం యితరులకు సహాయపడాలి (5బి వ.).
- వ్యత్యాసాలను, కష్టాలను ఎలా పరిష్కరించాలో మనం నేర్చుకోవాలి (6 వ.).
- దేవునిపై ఆధారపడ మనం తీర్మానించుకోవాలి (7–11 వచనాలు).
- సువర్ణ సూత్రం ప్రకారం మనం నడుచుకోవాలి (12 వ.).

ఈ సమయంలో, ప్రభువు యొక్క ఆహ్వానాన్ని యివ్వగోరతాం. నమ్మి బాప్తిస్మం పొందిన వారికి రక్షణ అని ప్రభువైన యేసు తెలియజేశారు (మార్కు 16:16). మరణ పర్యంతము నమ్మకముగా ఉన్నవారు జీవకిరీటము పొందుదురని ఆయన సెలవిచ్చారు (ప్రకటన 2:10). దైవ ప్రేరేపితులగు తన అపొస్తలుల ద్వారా, పాపము చేసిన క్రైస్తవులు మారుమనస్సు పొంది క్షమింపబడడానికి ప్రార్థించాలని తెలియజేయబడింది (అపొ. 8:22). ఇవి డేవిడ్ రోపర్ యొక్క "తీర్మాణాలు" కావు; ఇది స్పష్టమైన దేవుని వాక్యోపదేశమై ఉంది. నీ అంగీకారమో లేక తిరస్కారమో – నీ నిత్యత్వం ఎక్కడ గడపబడబోతావనే దానిపై ప్రభావం చూపుతుంది. (మత్తయి 7:21–27). నీవు క్రైస్తవుడవు కాగోరినట్టయితే, లేక నమ్మకమైన క్రైస్తవ జీవితానికి నీవు పునరుద్ధరణ పొందాలంటే, దయచేసి యిప్పుడే ఆలాగు చేయుము.[14]

---

సూచనలు

[1]ఈ ప్రసంగం అనేక సంవత్సరాల క్రితం సిద్ధపరిచాను గనుక అనేక సహాయ రచనలను ప్రస్తావించలేనందున క్షమాపణ కోరుతున్నాను. [2]ఈ పద ప్రయోగం అనేకులకు పరిచయం గనుక దీనిని ఉపయోగించాను. [3]Charles B. Williams, *The New Testament: A Translation in the Language of the People* (Chicago: Moody Press, 1949), 23. [4]గుడ్డివాడు గుడ్డివానికి త్రోవ చూపేది కొండమీద ప్రసంగం లూకా వర్ణనలో ఉంది. (లూకా 6:39, 40), శాస్త్రులు పరిసయ్యులకు ఉద్దేశింపబడినట్టుంది (మత్తయి 15:12–14). [5]ప్రతిపాదనను అవసరమును బట్టి ఉపయోగించుడి. [6]మరొకరు ఎవరో తప్పుడువారు అని చెప్పినందున, అలా చెప్పివాడు తప్పువాడు అని చెప్పువాడు తనను తాను నిందించుకొనువాడు. [7]దేవుని స్వరూపంలో చేయబడిన అక్షయమైన ఆత్మ జంతువులకు మనుష్యులకు వ్యత్యాసం కలుగజేస్తుందనుకో. [8]దీన్ని కొన్ని సార్లు "ఇన్ఫీరియారిటీ కాంప్లెక్సె" అంటారు. [9]తీర్పుకు సంబంధించిన

వాక్యాలను, ఉదాహరణాలను ప్రస్తావించు. [10]James Moffatt, *The Bible*: *A New Translation* (New York: Harper & Brothers, 1954), 217.

[11]మత్తయి 7:3–5లో ఐదు అంశాలతో పాటు మరికొన్ని వివరాలు తరువాత పాఠంలో చూడు. [12]ఇచ్చుట విషయంలో లూకా 6:38 గొప్ప దీవెనకరమైన లేఖన భాగమైయుంది. కనికరము నిచ్చువారు కనికరమును పొందుదురని ఈ సందర్భం ప్రత్యేకించి చెప్పబడింది. [13]John R. W. Stott, *The Message of the Sermon on the Mount* (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1978), 177. [14]ప్రసంగపు ముగింపులో ఆహ్వానాన్ని యిస్తున్నప్పుడు, తీర్పు తీర్చెడి ఆత్మగలవారి కొరకు ప్రార్థించు.